క్లుప్తంగా

29, 30 తేదీల్లో మండల స్థాయి క్రీడాపోటీలు

వరంగల్ స్పోర్ట్స్: హనుమకొండలో ఈనెల 29, 30 తేదీల్లో ఎస్‌జీఎఫ్ అండర్–14, 17 మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) మండల కార్యదర్శి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 23, 24 తేదీల్లో నిర్వహించాల్సి ఉండగా తేదీలు మార్చినట్లు పేర్కొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు.

రైల్వే కార్మిక నేతకు డాక్టరేట్



కాజీపేట: రైల్వే కార్మికోద్యమ నేత, సామాజిక కార్యకర్త కర్ర యాదవరెడ్డికి మంగళవారం అరుదైన గౌరవం దక్కింది. కాజీపేట పట్టణానికి చెందిన యాదవరెడ్డి కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుడడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాంతో రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైజ్ యూనివర్సిటీ యాదవరెడ్డిని గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేసింది. గోవాలో అతిథుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను సోమవారం అందుకున్నారు.

చిందు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మూగయ్య



కాజీపేట: చిందు వృత్తి కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కాజీపేట పట్టణానికి చెందిన గడ్డం మూగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిందు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గజవెల్లి గణపతి ఆధ్వర్యంలో మూగయ్యను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు సన్మానించారు.

భీమ్ మాల సంఘం కమిటీ ఎన్నిక



కాజీపేట అర్బన్: హనుమకొండ న్యూశాయంపేటలోని భీమ్ మాల పొదుపు, పరపతి పరస్పర సహాయ సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘంలో 649 మంది సభ్యులు ఉండగా 476 మంది సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా సిరిమిల్ల సారంగం, ఉపాధ్యక్షుడిగా మేదరి సారంపాణి, ప్రధాన కార్యదర్శి పాడుగుల నర్సయ్య, కోశాధికారిగా మల్లం రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కాందారి రాజమౌళి, డైరెక్టర్లుగా పరమల్ల కృష్ణస్వామి, గద్ద వెంకటేశ్వర్లు, అకేశ్వరపు సురేందర్‌ను ఎన్నుకున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



విద్యారణ్యపురి: పర్యావరణ పరిరక్షణకు హరితహారం ఎంతో దోహద పడుతుందని, అందుకు ప్రతీఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి సూచించారు. హనుమకొండలోని కిషన్‌పుర కాలనీవాసులకు చెట్ల ప్రాముఖ్యతను వివరించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో అనంత్, రాములు, రమేష్, అలీ, సత్యనారాయణ, లక్ష్మయ్య, కాలనీవాసులు చంచల్ అగర్వాల్, ప్రసాద్‌శర్మ, కిషన్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లన్నకు సహస్ర అలంకరణ



కాజీపేట: శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవతామూర్తులకు మహారుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులతో సహస్ర పుష్పాభిషేక పూజలు జరిపించారు. దేవాలయ ప్రధాన పూజారి ఐనవోలు ప్రవీణ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో పండితులు పూలతో ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. శ్రావణ మాసంలో వచ్చే పూజలు, విశిష్టతలను భక్తులకు పండితులు రేపాక శ్రీనివాస్‌శర్మ అనుగ్రభాషణం చేశారు.

ముగిసిన విగ్రహాల ప్రతిష్ఠాపన



కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి గ్రామంలో మూడు రోజులుగా సాగుతున్న నవగ్రహ, భక్తాంజనేయ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం ముగిశాయి. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు విగ్రహాలను ప్రతిష్ఠించారు. దాతలు చింతకుంట స్రవంతి – ప్రవీణ్, హనుమాన్ విగ్రహ దాతలు సుంచు అశోక్ – కవితలు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేద పండితులను పుర ప్రముఖులు సన్మానించారు.

నేత్రపర్వంగా శ్రావణమాసోత్సవం

శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శ్రావణ మొదటి సోమవారం, నాగపంచమిని పురస్కరించుకుని నగర వ్యాప్తంగా భక్తులు నేత్రపర్వంగా పూజలు నిర్వహించారు. శివుడికి ప్రీతికరమైన సోమవారం కావడంతో వేలాది మంది తరలివచ్చి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఉర్సు సుభాష్‌నగర్‌లో నాగేశ్వరస్వామి దేవాలయంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



మడికొండలోని మెట్టుగుట్టపై స్వయంభూ లింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



నర్సంపేట రోడ్డులోని కనకదుర్గ ఆలయంలో నాగేంద్రస్వామికి పాలుపోస్తున్న మహిళలు



కాశిబుగ్గ శివాలయంలో లింగానికి పాలాభిషేకం చేస్తున్న భక్తులు



కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఆలయ సముదాయంలో పుట్ట వద్ద పూజలు చేస్తూ..



వరంగల్ ఓసిటీలో నాగులమ్మ పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



ఖిలా వరంగల్: నాగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



మెట్టుగుట్టపై ఉన్న పుట్ట వద్ద పాలుపోసి పూజలు చేస్తున్న భక్తులు

కేంద్రంలో మళ్లీ మోదీ ప్రభుత్వమే

వరంగల్: కేంద్రంలో మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వమే వస్తుందని కేంద్ర వరంగల్ తూర్పు బీజేపీ పరిశీలకులు, యూపీ రాష్ట్రం బరేలి ఎమ్మెల్యే సంజయ్ అగర్వాల్ ధీమా వ్యక్తం చేశారు. తూర్పు నియోజకవర్గంలోని 28, 32, 33, 34వ డివిజన్ల సమావేశం ఓసిటీలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై తగు సూచనలు చేశారు. సమావేశంలో తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, నాయకులు అచ్చ విద్యాసాగర్, గంట రవి, వన్నాల వెంకటరమణ, వెంకటేష్, కనుకుంట్ల రంజిత్, రత్న కిషోర్, గడల కుమార్, బైరి శ్యామ్, ముంద్రాటి వెంకటేశ్వర్లు, మంద శ్రీను, రవి, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంజయ్ అగర్వాల్

నాగేశ్వరస్వామిని దర్శించుకున్న అగర్వాల్

ఖిలా వరంగల్: నాగుల పంచమి సందర్భంగా సోమవారం వరంగల్ – ఖమ్మం రోడ్డులోని ఉర్సు సుభాష్‌నగర్‌లోని శ్రీనాగేశ్వరస్వామి దేవాలయంలో స్వామిని బీజేపీరాష్ట్ర నేత, అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావులతో కలిసి సంజీవ్ అగర్వాల్ దర్శించుకున్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల ఇంటింటి ప్రచారం



హన్మకొండ చౌరస్తా: ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు



కాజీపేట సోమిడిలో..

హన్మకొండ చౌరస్తా: రాబోయే శాసనసభ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ 9వ డివిజన్‌లో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కత్తుల కవిత, గాండ్ల స్రవంతి, శోభ, శ్రీలత, మాధురి, సరిత, భాగ్యమ్మ, బుజ్జి, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో..

కాజీపేట రూరల్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కాజీపేట 47వ డివిజన్ బాపూజీనగర్‌లో కాంగ్రెస్ మహిళా నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు, డోర్ స్టిక్కర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల విజయ్‌కుమార్, అర్చన, అనితరెడ్డి, మాధవి, శాంత, ఉమ, రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, దొంగల కుమార్, బర్ల రాజ్‌కుమార్, మధుకర్, ఇమ్మడి నాగరాజు, సురేందర్, చిన్న పాల్గొన్నారు.

62వ డివిజన్ సోమిడిలో..

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడిలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ జక్కుల రమ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రాలను పంపిణీ చేశారు.

రెండో ఏఎన్ఎంలపై వివక్ష తగదు



ధర్నా చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు

హన్మకొండ: రెండో ఏఎన్ఎంల పట్ల కేసీఆర్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, అది సరికాదని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సెకండ్ ఏఎన్ఎం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గోపు సుజాత అన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని రెండో ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె సోమవారం 6వ రోజుకు చేరింది. ఈ క్రమంలో ఏఎన్ఎంలు బోనాలతో హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్దకు చేరుకుని ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా రమేష్, సుజాత మాట్లాడుతూ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు కొంగర సాలమ్మ, చంద్రకళ, లలిత, నాగలక్ష్మి, రజిత, శ్వేత, సుజాత, జ్యోతి, కరుణ, లలిత పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ఓసీ అందజేత

హన్మకొండ: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేని పేదరోగి దీనస్థితి తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసీ ఇప్పించి అండగా నిలిచారు. హనుమకొండ న్యూశాయంపేటకు చెందిన కొల్లూరి అనిల్.. లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా లివర్ ప్లాంటేషన్‌కు రూ.2.50 లక్షల ఖర్చు అవుతుందని పరీక్షించిన నిమ్స్ వైద్యులు చెప్పారని అనిల్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్ఓసీని హైదరాబాద్‌లోని అసెంబ్లీ కార్యాలయంలో కొల్లూరి అనిల్ తండ్రి స్వామికి చీఫ్‌విప్ సోమవారం అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ శివశంకర్ పాల్గొన్నారు.



ఎల్ఓసీ అందిస్తున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

ఆశ్రమంలో ఆత్మీయ సమ్మేళనం

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో మాచర్ల అశోక్ గౌడ్ జ్ఞాపకార్థం మృతుడి కుటుంబ సభ్యులు సోమవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్మిక సంఘం నాయకుడిగా జిల్లాలో మంచి పేరు దక్కించుకున్న అశోక్‌ను స్మరించుకుంటూ అన్నదానం చేసి ఆశ్రమ వాసులతో రోజంతా ఆత్మీయంగా గడిపారు.



సహృదయ ఆశ్రమంలో నిత్యావసర వస్తువులను అందజేస్తున్న అశోక్ కుటుంబ సభ్యులు

కొనసాగుతున్న ఇంటర్వ్యూలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాలకు ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి. క్యాంపస్‌లోని జియాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాలకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పోలీసు బందోబస్తు మధ్య వీడియో రికార్డింగ్ చేస్తూ ఇంటర్వ్యూలు చేశారు.

‘ఓపెన్ అడ్మిషన్ల’ పోస్టర్ల ఆవిష్కరణ

విద్యారణ్యపురి: తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈమేరకు సంబంధించిన వాల్‌పోస్టర్లను హనుమకొండలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిదని అన్నారు. అపరాధ రుసుంతో ఈనెల 31వరకు అడ్మిషన్లు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లక్ష్మీకాంత్, రత్నాకర్, అవినాష్, స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి

మామునూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, సోలార్ ఎనర్జీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్‌కుమార్ అన్నారు. బీటెక్ మొదటి ప్రవేశ పొందిన విద్యార్థులకు ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ డాక్టర్ దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

అకారణంగా వృద్ధురాలిపై దాడి

ఖిలా వరంగల్: అరువై ఏళ్ల వృద్ధురాలిపై ఓ వ్యక్తి దాడి చేసి గాయపర్చిన ఘటన సోమవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి శంభునిపేట గిరిప్రసాద్‌నగర్‌లో జరిగినట్లు సమాచారం. తన కొడుకు నిత్యం మద్యం తాగి దారితప్పుతున్నాడని వృద్ధురాలైన తల్లి మందలిస్తుండగా.. తననే తిడుతోందని పక్కింటి వ్యక్తి భావించి ఆమెపై కర్రతో దాడి చేయగా రక్తస్రావం అయింది. వెంటనే వృద్ధురాలిని ఆమె కుమారుడు ఎంజీఎంకు తరలించినట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్డుపై ఏఎస్ఎం కళాశాల సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ కరీమాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సంతోష్.. సోమవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి బయల్దేరారు. ఈక్రమంలో వరంగల్ – ఖమ్మం రోడ్డుపై ఏఎస్ఎం కళాశాల సమీపంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపై కింద పడిపోయాడు. దాంతో అతని తలకు బలమైన గాయాలయ్యాయి.

కాపర్ వైర్ చోరీ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామలో కాపర్ వైర్ అపహరణకు గురైంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని సుమారు రూ.30వేలు విలువగల కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.

దాస్యంకు టికెట్ కేటాయింపుపై హర్షం

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌కు బీఆర్ఎస్ అభ్యర్థిగా అధిష్టానం మరోసారి అవకాశం కల్పించడంలో పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలకు సోమవారం చేరుకుని బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

చీఫ్‌విప్‌కు అభినందనల వెల్లువ

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్‌భాస్కర్ పేరును సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నియోజక వర్గ మైనార్టీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్‌తో కలిసి వినయ్‌భాస్కర్‌కు అభినందనలు తెలిపారు.



హన్మకొండ: సంబరాల్లో బీఆర్ఎస్ నాయకులు

29వ డివిజన్‌లో..

రామన్నపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ దాస్యం వినయ్ భాస్కర్‌కు కేటాయించడంపై బీఆర్ఎస్ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ పాపయ్యపేట చమన్‌లో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కల్పలత సూపర్‌బజార్ వైస్ చైర్మన్ ఎండీ.షఫి, రాచర్ల రాము, గట్టు చందు, మాల కుమ్మరి పరశురాములు ఉన్నారు.

‘అరూరి’ అభ్యర్థిత్వంపై సంబరాలు



మడికొండలో సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

వరంగల్: వర్ధన్నపేట బీఆర్ఎస్ టికెట్ అరూరి రమేష్‌కు కేటాయించడంపై ఏనుమాముల 14వ డివిజన్‌లో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముదుసు నర్సింహ, కార్పొరేటర్ తూర్పాటి సులోచన, సారయ్య, మాధవి, గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, యాదగిరి, రాజపోశాలు, గంధం గోవిందు, పసులాది మల్లయ్య, పత్రి సుభాష్, విజయ, స్టాలిన్, ఆదాం, పత్రి సుభాష్, విజయ, అఫ్జల్ పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో..

మడికొండ: వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడవ సారి అరూరి రమేష్‌ను ప్రకటించడంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మడికొండ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, 46, 64వ డివిజన్ల అధ్యక్షులు బొల్లికొండ వినోద్, దువ్వ శ్రీకాంత్, నాయకులు గాండ్ల భిక్షపతి, అల్లం శ్రీనివాస్, ఈదురు అనిల్, వల్లెపు ఉపేందర్, రాసమల్ల వెంకటస్వామి, దేవేందర్, కుమార్‌రాజ, మహేందర్, కరుణాకర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా అరూరి రమేష్‌ను ప్రకటించడంపై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు హసన్‌పర్తి, భీమారం, గోపాలపూర్, వంగపహాడ్, సిద్దాపురం, దేవన్నపేట గ్రామాల్లో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రజిత, సిరంగి సునీల్, ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ రేనుకుంట్ల సునీత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, డివిజన్ అధ్యక్షుడు మణీంధర్‌నాథ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌కు టికెట్‌పై హర్షాతిరేకాలు

వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గ టికెట్‌ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మళ్లీ కేటాయించడంపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కాశిబుగ్గ, ఎల్‌బీనగర్‌లలోని 19, 20, 21వ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, ఓని భాస్కర్, ఫుర్కాన్, మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, ఆర్‌టీఏ సభ్యులు గోరంట్ల మనోహర్, ఇక్బాల్, ఉమా మహేందర్, దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజు, నూకల రాణి, కంచ సంపత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మరోసారి తనకు అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ చౌరస్తాలో..

వరంగల్ చౌరస్తా: వరంగల్ తూర్పు బీఆర్ఎస్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మళ్లీ కేటాయించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు వరంగల్ చౌరస్తాలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, నవీన్ కుమార్ దంపతులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమకారుడికి ఆర్థిక సాయం



రంజిత్‌కుమార్‌కు చెక్కు అందజేస్తున్న బాధ్యులు

కేయూ క్యాంపస్: రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమకారుడు అబ్బోజు రంజిత్‌కుమార్ పక్షవాతానికి గురై గత ఆరునెలలుగా మంచానికే పరిమితమయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ.30వేలు స్పందించి ఆర్థికసాయం చేయగా, అందుకు సంబంధించిన చెక్కును కాకతీయ యూనివర్సిటీలోని క్యాంటిన్ ప్రాంతంలో రంజిత్‌కుమార్‌కు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్‌కన్నా, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇట్టబోయిన తిరుపతి, కుర్మామాజి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు అరూరి రంజిత్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సూత్రపు అనిల్, బీఆర్ఎస్‌వీ కేయూ బాధ్యులు జెట్టి రాజేందర్, రాష్ట్ర నాయకులు రాజగోపాల్ పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా నిలవాలి

వరగంల్ అర్బన్: అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించి జవాబుదారీగా నిలవాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రేటర్ వరంగల్ గ్రీవెన్స్‌కు 61 అర్జీలు రాగా.. అత్యధికంగా అనుమతులు లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవన నిర్మాణాలు, స్థలాల కబ్జాలపై ఫిర్యాదులు అందాయి. వాటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ఇంజనీరింగ్ విభాగానికి 12, ప్రజారోగ్యం, శానిటేషన్‌కు 4, ఉద్యానవన విభాగానికి 2, పన్నుల సెక్షన్‌కు 11 వచ్చాయి. వాటిని పరిశీలించిన కమిషనర్ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మిగతా వాటిని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు అందజేశారు.



వినతులు స్వీకరిస్తున్న కమిషనర్, అధికారులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

కాజీపేట: ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిశ్రాన్ సుల్తానా, మంద శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని ఎద్దేవాచేశారు. ఆందోళన కార్యక్రమంలో బొచ్చు కల్యాణ్, సూరం అనూష, హథిరాం, ప్రశాంత్, మయూరి, వరుణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.